

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం , 22 మే , 2024 పేజీలు : 03


# ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన

## రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### ఎస్పీ సింధు శర్మ




సదశివనగర్, సూర్య మేజర్ న్యూస్, మే 21 :

సమాజంలో పలు విషయాలకు భయపడుతూ కుటుంబం, పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకుంటున్న గాని రోడ్డు ప్రమాదాల పట్ల భయపడడం లేదని, తద్వారా ప్రమాదాలకు గురైనిండు ప్రాణాలు కోల్పోతున్నారని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. మనపై కుటుంబం ఆధారపడి ఉందని గమనించి, బయటికి వెళ్ళేటప్పుడు తప్పక ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, లేకుంటే కుటుంబ రోడ్డున పడతారని హితవు చెప్పారు. మంగళవారం సదాశివనగర్ మండలం మర్కల్ లో సిపిఆర్, ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన, శిక్షణ కార్యక్రమాలతో పాటు రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. పలువురు పొలిసు అధికారులు, సిబ్బంది రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని సదాశివనగర్ మండలం జాతీయ రహదారిలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, గత సంవత్సరం జిల్లాలో 550 ప్రమాదాలు జరిగాయని, అయినా ప్రజలు బయపడడంలేదని, రూల్స్ పాటించకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుచున్నాయని గుర్తించి రహదారుల ప్రక్కన గల డాబాలు, హొటళ్ళు, పాన్ షాప్ లు, రిపేర్ షాపులు, ఇతర దుకాణాలు, ప్రజలకు అవగాహన నిమిత్తం ఈ శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. తాగి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, అతివేగం, ఓవర్ టేక్ చేయడం, సామర్థ్యానికి మించి ఎక్కించుకోవడం, రాంగ్ సైడ్ వెళ్లడం, సిగ్నల్స్ జంప్ చేయడం తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు తమ కళ్ళెదుట ప్రమాదం జరిగిన వెంటనే మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి బాధితులకు సహాయ చర్యలు చేపట్టి, వైద్య సహాయం అందించగలిగితే ఒకరి ప్రాణం కాపాడమన్న ఆత్మ సంతృపి కలుగుతుందని, ఆ కుటుంబం కూడా జీవితాతంతం గుర్తు పెట్టుకొని ఆశీస్సులు అందిస్తారని



అన్నారు. అదేవిధంగా దైనందిన జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో మార్పు ద్వారా చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురవుచున్నారని, ప్రతి ఒక్కరు సిపిఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండడం వల్ల, చుట్టుప్రక్కల గుండె పోటుకు గురైన వారికి వైద్య సహాయం అందేలోపు మనమే సిపిఆర్ చేసి బ్రతికించవచ్చని అన్నారు. సిపిఆర్ లో గుండె పై ఒత్తిడి చేయడం, కృత్రిమ శ్వాస ఇవ్వడం ద్వారా రక్త ప్రసరణ జరిగి 2,3 రేట్లు బ్రతికే అవకాశముందని అన్నారు. కాగా ప్రమాద సమయంలో,డెలివరీ సమయంలో రక్తం కావలని ఉంటుందని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు బాధ్యతగా రక్తదానంచేయవలసినదిగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఒకరికి ప్రాణాధానంచేయాలంటే మరొకరు రక్తం దాన చేయవలసి ఉంటుందని, ఇప్పుడిప్పుడే ప్రజలలో అవగాహన వస్తున్నదని, స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వస్తున్నారని, రక్తదానం చేయడంలో మన జిల్లా ముందున్నదని అన్నారు.

అంతకుముందు జాతీయ రహదారుల అధికారులు, పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై, వైద్యాధికారులు సిపిఆర్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, ఫిజికల్‌గా వివరించారు. ఈకార్య క్రమంలో ఎఎస్పీ కాజల్, ఎల్లారెడ్డి డీఎస్పీ,రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, సిఐలు, ఎస్సైలు, పోలీసులు, వివిధ డాబాలు, హొటల్, పాన్ షాప్ యజ మానులు, ప్రజలు పాల్గొన్నారు.



# కాలభైరవ స్వామి ఆలయంలో ఘనంగా సింధూర పూజలు

రామారెడ్డి మే 21 ,సూర్య మేజర్ న్యూస్ :

కాలభైరవ స్వామి ఆలయంలో ఘనంగా సింధూర పూజలు నిర్వహించామని ఆలయ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వైశాఖ మాసం పురస్కరించుకొని ప్రతి మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అన్నారు. వేకువ జామున పలు ప్రాంతాల నుండి వివిధ మార్గాల గుండా భక్తులు ఆలయానికి చేరుకొని మూల బావి వద్దకు వెళ్లి స్నానాలు ఆచరించి, తడి బట్టలతో స్వామి వారికి మంచి నీరుతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా స్వామివారికి పలు రకాల ( స్వీట్ ) తిను బండారాలతోని స్వామివారిని అలంకరించి డోలారోహణం , అభిషేక, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అలరించిన భజన పాటలతో ఆలయం అంతా మార్మోగింది. భక్తులు వెంట తెచ్చుకున్న మొక్కలను హుండీలో వేసి మొక్కు తీర్చుకున్నారు. వేద మంత్రోత్స వాలతో ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్ర మంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి.

మాచారెడ్డి, మే 21, సూర్య మేజర్ న్యూస్ :

మాచారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నౌసి లాల్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మండల యూత్ అధ్యక్షులు రాజిరెడ్డి, మాచారెడ్డి మండల మైనార్టీ అధ్యక్షులు, మాచారెడ్డి మండల ఎస్సీ అధ్యక్షులు రామచంద్రం, మాచారెడ్డి మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## బోర్లం చెరువులో గుర్తుతెలియని మృతదేహం



బాన్సువాడ, మే 21, సూర్య మేజర్ న్యూస్ :

బాన్సువాడ పట్టణంలో జంట హత్య సంఘటన ఇంకా ప్రజలు మరొక ముందే బాన్సువాడ మండలం బోర్లం శివారులో గుర్తుతెలియని యువకుని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదవశాత్తు పడి చనిపోయారా? లేక ఎవరైనా హత్య చేసి చెరువులో పడేసి ఉంటారా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బోర్లం గ్రామ చెరువు పెద్ద తూము ప్రక్కన నీటిలో యువకుని మృతదేహం బయటపడింది. మృతదేహం బ్లూ కలర్ షర్ట్, నలుపు కలర్ ప్యాంటు ధరించి ఉంది. బాన్సువాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి పోస్ట్ మార్టం కి తరలించారు.

## సిద్ధిరామేశ్వరాలయంలో ఘనంగా ప్రారంభమైన వాస్తు హోమ కార్యక్రమం

బిక్కనూర్ మే 21 సూర్య మేజర్ న్యూస్:

మండల కేంద్ర శివారులో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయంలో మంగళవారం వాస్తు హోమ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. హైకోర్టు న్యాయమూర్తి పెద్దబచ్చ గారి రామ్ రెడ్డి- కృష్ణకుమారి దంపతులు తమసొంత నిధులతో నిర్వహిస్తున్న హోమ కార్యక్రమానికి ఉడిపి నుండి వచ్చిన వేద బ్రాహ్మణులచే హోమ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ ఆవరణలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వాస్తు హోమ కార్యక్రమాన్ని నిర్వ హించారు. అనంతరం హైకోర్టు అడ్వకేట్ రామ్ రెడ్డి మాట్లా డుతూ మండల పరిధిలో పురాతన ఆలయాలు పెద్ద ఎత్తున కాలగర్భంలో కలిసిపోయాయని, వాటిని పునఃరుద్ధరించేందుకు ఆయా కుల సంఘాల పెద్దలు ముందుకు రావాలని, తన వంతుగా సహకారం అందిస్తానని ఆయన చెప్పారు. ఆలయాల పునరుద్ధరణకు, లోక కళ్యాణార్థం వాస్తు హోమ కార్యక్రమాన్ని 9 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు హైకోర్టు న్యాయవాది రామ్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి సదాశివ్ మహంత్, ఆలయ కమిటీ చైర్మన్ అందె మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, పెద్ద బచ్చా గారి జనార్దన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ తునికి వేణు, ఆలయ ప్రధాన అర్చకులు రామగిరి శర్మ, ఉడిపి నుండి వచ్చిన బ్రాహ్మణులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# ఆపదలో గోర్ (లంబాడా) అమ్మాయి

## వైద్య సాయం కోసం ఎదురు చూపులు

- లూపస్ అనే గుర్తు లేని మాయ రోగంతో బాదపడుతున్న ఆడ బిడ్డను ఆదుకోవాలి అపన్నాహస్తం కోసం ఎదురుచూపులు...దయార్థ హృదయాలారా ఆదుకోండి!!
- ఇప్పటి వరకు 10 లక్షల రూపాయలు ఖర్చు .
ఇంకా చికిత్సకు 30 లక్షలు కావాలని వైద్యులు చెబుతున్నారు.
- ఇప్పటి వరకు ఆ కుటుంబం రూ.10 లక్షల అప్పు.
- రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఆ కుటుంబానికి ఆదుకోవాలని వేడుకుకుంటున్నారు .
- రెక్కాడితే గాని బుక్కాడాదు. రాత్రింబవలు పని చేస్తేనే కుటుంబ పోషణ.
- అంతుచిక్కని మాయ రోగం లూపస్ వ్యాధి సోకడంతో అప్పుల ఊబిలోకి వెళ్లిన కుటుంబం.




రామారెడ్డి, మే 21,సూర్య మేజర్ న్యూస్ :

రామారెడ్డి గ్రామం రాజమ్మ తండా కాలనికి చెందిన భూక్యా భన్సి (40) కూలి పని చేస్తూ భార్యా పిల్లలను పోషించుకుంటున్నాడు. అతనికి ఇద్దరూ సంతానం లావణ్య(15) కొడుకు అనిల్ (17) తన కూతురుకి వింత వ్యాధి ల్యుపస్ తో బాధపడుతున్నది. హైదరాబాద్ లో కిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టారు. ఇంకా నయం కాలేదు. చికిత్సకు ముప్పై లక్షలు కావాలంటున్నారు వైద్యులు. ఇప్పటివరకు అప్పు సప్పు చేసి భార్య పైనున్న బంగారాన్ని సైతం కుదవపెట్టి చికిత్సకు ఖర్చు పెట్టారని తండా వాసులు చెపుతున్నారు. తన బిడ్డ ప్రాణాన్ని కాపాడలంటూ తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం కొరకు ఎదురు చూస్తున్నారు. సహాయం చేద్దాం. మానవత్వాన్ని చాటుదాం మనకు తెలియ కుండా వృధాగా ఎంతో ఖర్చు పెడుతుంటాం. ఆ నిరుపేద కుటుంబానికి మీరు చేసే చిన్నపాటి సహాయం ఆ కుటుంబానికి బరోసను కల్పించి, మనోధైర్యాన్ని ఇచ్చిన వాళ్ళం అవుతాం. భూక్యా బన్సీ నాయక్ అనే నిరుపేద కుటుంబానికి అండగా నిలుద్దం, మన వంతుగా సహాయం చేద్దాం అని సేవాలాల్ సోషల్ సర్వీస్ ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవిలాల్ నాయక్ ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ నిరుపేద గిరిజన బిడ్డను కాపాడాలని కోరుతున్నారు.

## ఘనంగా స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి



ఎల్లారెడ్డి, 21 మే, సూర్య మేజర్ న్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మంగళవారం కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్వర్యం లో స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి నీ పురస్కారించుకొని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పుల మాల వేసి నివ్వాలర్పించారు అనంతరం మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా స్వర్గీయ రాజీవ్ గాంధీ చేసిన కార్యక్రమాలను కీర్తించారు. ఈ కార్య క్రమామ్ లో యూత్ కాంగ్రెస్ నాయకులు మండల మరియు పట్టణ అధ్యక్షులు సంతోష్ నాయక్, సిదిరాములు అలాగే యన్ యస్ యు ఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి సామేల్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సజ్జద్ , శంకర్ తో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి: కాంగ్రెస్ పార్టీ

బిక్కనూర్ మే 21 సూర్య మేజర్ న్యూస్:

స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటాన్ని పెట్టి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఎన్నికల కోడ్ ఉన్నందున చిత్రపటానికి పూల మాలలు వేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, పార్టీ నాయకులు మద్దూరి రవి, గుండె బాబు, మహేందర్, నవీన్ గౌడ్, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ కర్నాల శ్రీనివాస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అంతంపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేకాధికారి శరత్

## ప్రత్యేకాధికారి శరత్ కు పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్



కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్ మే 21

జిల్లాలో మిగిలిన 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని నాలుగు రోజుల్లో పూర్తిగా కొనుగోలు చేయవలసినదిగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల ప్రత్యేక అధికారి, రాష్ట్ర గిరిజనాభివృద్ధి శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ ఎ.శరత్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా పౌరసరఫరాలు, సహకార శాఖ, మార్కెటింగ్, రవాణ, వ్యవసాయ, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, రైస్ మిల్లర్లతో ధాన్యం కొనుగోళ్ల వేగవంతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 2.65 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఇందుకు సహకరించిన మిల్లర్లను ప్రశంసిస్తూ ఇంకా మిగిలిన 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు సహకరించాలని రైస్ మిల్లర్లను కోరారు. వాతావరణం పొడిగా ఉన్నందున రాబోయే నాలుగు రోజులలో పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయటకు ప్రతి కేంద్రానికి ప్రత్యేకాధికారులను నియమించి తహసీల్దార్, వ్యవసాయాధికారులు బాద్యులను చేస్తూ మానిటరింగ్ చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం రోజు వారి లక్ష్యం నిర్దేశించుకొని కేంద్రాల నిర్వాహకులు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, మిల్లర్లతో సమన్వయము చేసుకుంటూ కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా సహకార, ఐకెపి అధికారులు రోజు కేంద్రాలను సందర్శించి ధాన్యం తూకం వేసిన నాలుగు గంటల్లో లోడింగ్ చేసి లారీల ద్వారా మిల్లులలకు తరలించి అక్కడ మరో 5 గంటల్లో అన్ లోడింగ్ అయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు. సకాలంలో లారీలు అందుబాటులో లేకపోతె రోడ్డు పై వెళ్లే లారీలను, ట్రాక్టర్లను అపి లోడింగ్ చేసి పంపాలని సూచించారు. నాలుగు రోజుల్లో కొనుగోలు పూర్తి చేయకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోళ్ల విషయంలో అధికారులు, రైస్ మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి వంద శాతం కొనుగోలు పూర్తి చేయాలని చెప్పారు. అంతకుముందు బిక్నూర్ మండలం అంతంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, రైతులతో ముఖాముఖీ అయ్యారు. ధాన్యం సేకరణ వేగవంతం చేయవలసినదిగా కేంద్రం నిర్వాహకులకు సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ రాజంపేట, బీబీపేట్, సదాశివనగర్, బిక్కనూర్ మండలాలలో ధాన్యం కుప్పలు న్నాయని, ప్రతి రోజు 9 వేల మెట్రిక్ టన్నుల మేర వచ్చే నాలుగు రోజులలో ధాన్యం పూర్తిగా కొనుగోలు చేసేలా తహసీల్దార్లు, వ్యవసాయాధికారులు పర్యవేక్షిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, ఇంచార్జి జిల్లా మేనేజర్ నిత్యానందం, డిసిఓ రమ్య, జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి, జిల్లా రవణాధికారి శ్రీనివాస్ రెడ్డి, సహకార శాఖ అధికారులు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఉఫాది పనులను పరిశీలించిన సెంట్రల్ సెక్రటేరియట్ టీం

సదాశివనగర్ మే 21 సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని పద్మాజివాడి గ్రామ శివారులోని చెరువులో నిర్వహిస్తున్న ఉఫాది పనులను మంగళవారం సెంట్రల్ సెక్రటేరియట్ టీం పరిశీలించారు. రైతు వేదికలో అగ్రికల్చర్ డిఫార్ట్ మెంట్ అధికారులు రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ని అబివృద్ది పనులను సంద ర్శించారు. నాలుగు రోజులపాటు సందర్శించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మౌలిక వసతుల వివరాలను గ్రామస్తులు నుంచి సేకరించి ఉన్నతాధికారులకు తెలియజేస్తారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఎం.పి.ఓ సురెందర్ రెడ్డి, ఏపీఓ మధు, పంచాయతీ కార్యదర్శి ప్రశా%శీ%త్, పీల్డ్ అసిస్టెంట్ అనిత తదితరులు పాల్గొన్నారు.



# బస్వాపూర్ లో ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణానికి స్థల పరిశీలన

బిక్కనూర్, మే 21, సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణానికి గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘ నిధులు 20 లక్షల రూపాయలతో ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించడం జరుగుతుందని ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దయాకర్, నాయకులు బాగా రెడ్డి, సిద్ధి రాములు, మల్లారెడ్డి జీవన్, బాబు, లోకేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నేటి యువత రాజీవ్ గాంధీ బాటలో నడవాలి

## మాజీ గ్రంథాలయ చైర్మన్

కామారెడ్డి సూర్య మేజర్ న్యూస్ మే 21

నేటి యువత దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బాటలో నడవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పున్న రాజేశ్వర్ సూచించారు. మంగళవారం కామారెడ్డిలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పండ్లరాజు, కౌన్సిలర్లు రాజేశ్వర్, శివ కృష్ణమూర్తి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# వెంకటపూర్ లో తాగు నీటి సమస్యను తీర్చిన యంయల్ఏ మదన్ మోహన్



ఎల్లారెడ్డి, 21 మే, సూర్య మేజర్ న్యూస్ :

ఎల్లారెడ్డి మండలం లోని వేంకటాపూర్ గ్రామ ప్రజలు తాగు నీటి సమస్యా తో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని యం ఎల్ ఏ మదన్ మోహన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మంగళా వారం బోరు వేసి మోటార్ బిగించి ప్రజల య్నెక్క తాగు నీటి సమస్యను తీర్చడం జరిగిందనీ తెలిపారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన యం యల్ ఏ మదన్ మోహన్ కు వేంకటపూర్ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.